రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు. టమాట రూ. 15, వంకాయ రూ. 23, బెండ రూ. 35, పచ్చిమిర్చి రూ. 35, కాకర రూ. 35, బీర రూ. 38, క్యాబేజి రూ. 16, ఫ్రెంచిబీన్స్ రూ. 40, క్యారట్ రూ. 32, దొండ రూ. 45, చిక్కుడు రూ. 45, గోకర రూ. 35, బీట్‌రూట్ రూ. 40, క్యాప్సికం రూ. 50, ఆలు రూ. 25, దోస రూ. 15, సొరకాయ రూ. 13, పొట్లకాయ రూ. 13, ఉల్లిగడ్డ రూ. 34, చామగడ్డ రూ. 37. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

గో సంతతిని కాపాడుకుందాం

చంచల్‌గూడ: గో సంతతిని కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాదన్నపేట మార్కెట్ గోశాల గౌరవ అధ్యక్షుడు సహదేవ్‌యాదవ్ అన్నారు. బుధవారం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో గోశాలలో ప్రత్యేక పూజలు చేసి గో సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ కృష్ణుడి సంకీర్తనలు ఆలపిస్తూ కుర్మగూడ డివిజన్‌లోని వీధుల్లో భజన చేశారు. ఈ సందర్భంగా సహదేవ్‌యాదవ్ మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోవు విశిష్టతను చిన్నారులకు బాల్యం నుంచి వివరించాలన్నారు. కృష్ణుడు బోధించిన భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించేలా ప్రయత్నించడం, కృష్ణతత్వాన్ని విస్తరించడమే ఇస్కాన్ లక్ష్యమని ప్రతినిధి ప్రేమ్‌రతన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు ఉగాది మహేష్, నిరంజన్ యాదవ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, యుగేంధర్, వరుణ్, పండిత్, జనార్దన్, అనిల్‌యాదవ్, వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.

సంస్మరణ సభ



సంస్మరణ సభలో మాట్లాడుతున్న వీరయ్య

వనస్థలిపురం: ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడడంలో నండూరి సుమిత్ర కీలక పాత్ర పోషించారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. వనస్థలిపురం ద్వారకామయినగర్‌లోని గ్రీన్ మెడోస్ హోంలో జరిగిన నండూరి సుమిత్ర సంస్మరణ సభలో వీరయ్య పాల్గొని మాట్లాడారు. ఆయా ఉద్యమాలలో నండూరి ప్రసాదరావు వెనుక ఉండి సుమిత్ర ఆయనకు తగిన సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, జాన్‌వెస్లీ, భూపాల్, యాదయ్య, రమా, ఈశ్వర్‌రావు, ప్రసాద్, చంద్రమోహన్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సభ్యులను సత్కరిస్తున్న కాలనీవాసులు

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణకాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని బుధవారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాంతారెడ్డి, కోశాధికారిగా మురళీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండల్, మహిపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కె.దశరథరామిరెడ్డి, మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా లింగయ్య, శ్రీశైలంగౌడ్, జాయింట్ సెక్రటరీగా మల్లేశ్, కనకాచారి, సలహాదారులుగా రవీందర్‌నాయక్, ఎల్.శ్రీకాంత్‌రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులుగా శ్రీధర్‌రెడ్డి, రవీందర్, రవిచంద్ర, ప్రవీణ్, అరుణ్, రాజు, యాదయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సందేశమిస్తున్న పాస్టర్ సామ్యూల్‌బాబు బైరపోగు



దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో.. పాస్టర్లు బోడ సాల్మన్, శాంతకుమార్



క్రిస్మస్ వేడుకలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఏసు జననం.. జగమంతా సంబరం

కిటకిటలాడిన చర్చిలు | సామూహిక ప్రార్థనలు



ప్రార్థనల్లో పాల్గొన్న చిన్నారులు, క్రైస్తవసోదరులు

సైదాబాద్: క్రిస్మస్ పర్వదినం అందరిలోనూ ప్రేమాభిమానాలు, సుఖశాంతులను పెంచుతుందని ఫెయిత్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ భీముడు నాయక్ అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ పరిధి సింగరేణి కాలనీలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భీముడు నాయక్, అసోసియేట్ పాస్టర్ ఆర్.మంజులా నాయక్‌తో కలిసి కేక్ కట్‌చేసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మలక్‌పేటలో

మలక్‌పేట: సర్వ మానవాళి జీవితంలో ఆనందం, సంతోషాన్ని నింపిన యేసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని బేతనీయ బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు బైరపోగు అన్నారు. మూసారంబాగ్ కేటీనగర్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీస్తు జనన శుభ సందేశాన్ని అందించారు. స్తుతి గీతాలతో ఆరాధించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు క్రిస్మస్ వేడుకల్లో శీలాడొరతి బైరపోగు, సుధీర్ పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో..

దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ పర్వదినం ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ రెవరెండ్ బోడ సాల్మన్ బైబిల్ లేఖనాలు బోధించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. క్వాయర్ టీమ్ స్తుతి గీతాలతో యేసు క్రీస్తును సామూహికంగా ఆరాధించారు. చర్చి కమిటీ అధ్యక్షుడు లూకానందరావు, సెక్రటరీ వినోద్ బచ్చు, ట్రెజరర్ ఇందర్‌జీ, ఎడిఫస్ చైర్మన్ ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో..

మూసారంబాగ్ ఎస్‌బీహెచ్‌కాలనీలోని క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో క్రిస్మస్ ఆరాధనలు ఘనంగా జరిగాయి. చర్చి ఫౌండర్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంఎస్ ప్రభుచరణ్ వ్యాకోపదేశం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ వన్య ఇమ్మానుయేల్, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ పరిధిలో..

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీలలోని చర్చిలలో బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆరాధన, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వనస్థలిపురం లిటిల్ ల్యాంబ్ చర్చిలో...

వనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలో డా.కే.సుదర్శన్‌రావు, పాస్టర్ ప్రమోద్‌కుమార్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో చర్చి అధ్యక్షుడు టీ.ఎస్.బాబూరావు, ఉపాధ్యక్షులు జార్జిముల్లర్, కార్యదర్శి భానుకిరణ్, సంయుక్త కార్యదర్శి ఎన్.జాన్, కోశాధికారి సురేష్‌కుమార్, జాకబ్ ప్రసాద్, రఘురాం, కాంతా రమేష్, విజయలక్ష్మి లాజరస్ పాల్గొన్నారు.

బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో..

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బాప్టిస్టు చర్చి సభ్యులు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్యాలయంలో ఆయనతో కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎవానందం, బెంజిమన్, జోసెఫ్, జైపాల్, జేమ్స్, కేదారి విష్ణు పాల్గొన్నారు.



మూసారంబాగ్ క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో..



కేటీనగర్‌లో క్రిస్మస్ ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

ప్రేమించాలంటూ యువతిపై కత్తితో దాడి

వ్యక్తి రిమాండ్

మలక్‌పేట: ప్రేమించాలంటూ ఓ యువతిపై కత్తితో దాడి చేసిన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ వివరాల ప్రకారం.. మూసారంబాగ్ డివిజన్ శాలివాహన నగర్ రోడ్ నంబర్-10లో నివాసముండే విజయలక్ష్మిని అదే ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట్(30) ప్రేమించాలంటూ వేధింపులకు గురి చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం విజయలక్ష్మి భవనం టెర్రస్‌పైకి వెళ్లగా వెంకట్ ఆమెపై కత్తితో దాడి చేయడంతో చేతికి స్వల్ప గాయాలయ్యాయి. తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకుంటానని లేదంటే చంపేస్తానని బెదిరించాడు. యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బుధవారం వెంకట్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఘనంగా సుదర్శన హోమం



హోమంలో పాల్గొన్న సురేందర్‌యాదవ్

మన్సూరాబాద్: వేద హవన సహిత గజేంద్ర మోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞానయజ్ఞ మహోత్సవాల్లో భాగంగా బుధవారం సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగోలు డివిజన్ పరిధి జనప్రియ ఎన్‌క్లేవ్ కాలనీలో వైదిక విజ్ఞానట్రస్ట్, ధర్మరక్ష సంస్థ సంయుక్త ఆధ్వరంలో కొనసాగుతున్న పాంచాహ్నిత జ్ఞానయజ్ఞ మహోత్సవాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ హాజరయ్యారు.

ఆర్థిక సాయం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన లక్ష్మి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు బుధవారం బాధితురాలికి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. అన్ని విధాల అండగా ఉంటామని వారికి హామీనిచ్చారు. ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేయించి నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కొండ శ్రావణ్‌కుమార్‌యాదవ్, కాలనీవాసులు ఉన్నారు.

పేదోడికి 'ఇందిరమ్మ' మోడల్‌హౌస్

ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నమూనా నిర్మాణం

- అనంతరం లబ్ధిదారులకు అవగాహన
- ఒక్కో యూనిట్ విలువ రూ.5 లక్షలు
- నాలుగు విడతలుగా చెల్లింపు
- తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు



మహేశ్వరం: ఎన్నికల్లో ప్రకటించిన విధంగా పేదోడి సొంతింటి కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా తొలుత ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. పరిశీలన ప్రక్రియ అనంతరం అధికారులు నిజమైన అర్హుల కోసం సర్వే చేస్తున్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు వారి వివరాలను ప్రభుత్వం రూపొందిచిన యాప్‌లో పొందుపరుస్తున్నారు. ఇప్పుడు ఏకంగా ఇళ్ల నమూనాలను శ్రీకారం చుట్టింది. ఈ ఆకృతుల్లో ఇళ్లు నిర్మించుకోవాలంటూ లబ్ధిదారులకు అవగాహన కల్పించనున్నారు.

గృహ నిర్మాణ శాఖ ఆవరణలో..

ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు నమూనా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం సమీపంలోని గృహ నిర్మాణ శాఖ ఆవరణలో మోడల్ ఇంటి నిర్మాణానికి అనువైన స్థలాన్ని హౌసింగ్ డీఈ, ఏఈ, ఎంపీడీఓ, పంచాయతీరాజ్ ఏఈలు పరిశీలించారు. త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

దశలవారీగా చెల్లింపులు..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లించనుంది. ఈ మొత్తాన్ని పునాది నుంచి స్లాబ్‌లెవల్, ప్లాస్టరింగ్ వరకు నాలుగు విడతల్లో అర్హుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయనుంది. పునాది దశలో రూ.లక్ష, కిటికి దశలో రూ.1.75 లక్షలు, స్లాబ్ దశలో రూ.1.25 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక మరో లక్ష ఇవ్వనుంది. దీంతో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారు. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించనుంది.

నచ్చిన రీతిలో..

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనాను అనుసరించి బెడ్ రూమ్, అటాచ్ బాత్ రూమ్, కిచన్, ప్రహరీ, స్లాబ్ పైకి వెళ్లేందుకు మెట్ల నిర్మాణం తప్పనిసరి. కనీసం 400 ఫీట్లలో ఇంటి నిర్మాణం చేపట్టాలి. ఆర్థిక స్తోమత ఉంటే 500 వరకు నచ్చిన రీతిలో నిర్మించుకునే అవకాశం కల్పించింది. ఈ డిజైన్‌లోనే నిర్మించుకోవాలని ఎలాంటి ఆదేశాలు పెట్టలేదు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు

మన్సూరాబాద్: సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలో కాలనీవాసులు సొంత డబ్బులతో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను బుధవారం ఆయన వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలతో కాలనీవాసులకు భద్రత పెరుగుతుందన్నారు. ప్రతి కాలనీవాసులు తమ తమ కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల విఠల్‌రెడ్డి, టంగుటూరి నాగరాజు, చంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ శివసేనారెడ్డి



చైర్మన్ శివసేనారెడ్డిని జ్ఞాపికతో సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

బడంగ్‌పేట్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. బాచుపల్లిలోని పల్లవి స్కూల్ వార్షికోత్సం సందర్భంగా స్పోర్ట్స్ జైట్ ఎలజైన్-2024 పేరుతో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివసేనారెడ్డితో పాటు కల్నల్ అనిల్‌కుమార్, నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన్ ఆనంద్, ఇండియన్ మౌంటెనీర్ మలావత్ పూర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజయం సాధించాలంటే పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా మార్చ్ ఫాస్ట్, స్పార్కిల్ స్క్వాడ్, డాన్సింగ్ పెటల్స్, స్వే అండ్ స్లైడ్ బాంబూ, బీట్స్ ప్లాగ్ ఆఫ్ యూనిటీ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమురయ్య, డైరెక్టర్ సుశీల్, అకాడమిక్ డైరెక్టర్ సుధ, మల్కా యశస్వి, ప్రిన్సిపాల్ బి.అనురాధ, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

అటల్‌జీ సేవలు అజరామరం

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు అజరామరం అని పలువురు వక్తలు కొనియాడారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం మలక్‌పేట, ఎల్‌బీనగర్ నియోజకవర్గాల్లో ఆయన చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



వనస్థలిపురం కాంప్లెక్స్‌లో..



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి



కుర్మగూడలో బియ్యం పంపిణీ చేస్తున్న సహదేవ్‌యాదవ్



ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంచుతున్న బీజేపీ నాయకులు



పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న నాగోల్ కార్పొరేటర్ అరుణ



కొత్తపేటలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్



జగన్‌గౌడ్‌కు భారత రాజ్యాంగాన్ని అందజేస్తున్న నరేశ్‌యాదవ్



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి